***RELEASED FROM***

***CPI(M) State Office***

H.No. 27-28-12, Yamalavari Street,
Governor Pet, Vijayawada -2
PH 0866 - 2577202, Fax : 0866-2577203.
E-mail: cpimap@gmail.com

# వామపక్ష పార్టీలు

ప్రచురణార్థం/ ప్రసారార్థం: విజయవాడ,

తేది : 27 ఫిబ్రవరి, 2021.

**విశాఖ స్టీల్ ప్లాంట్ ప్రైవేటీకరణకు వ్యతిరేకంగా**
**మార్చి 5వ తేది రాష్ట్ర బంద్‌కు వామపక్షాల మద్ధతు**

విశాఖ స్టీలు ప్లాంటును ప్రైవేటీకరణ చేయాలన్న మోడీ ప్రభుత్వ నిర్ణయాన్ని తిప్పికొట్టేందుకు విశాఖ ఉక్కు పరిరక్షణ పోరాట వేదిక మార్చి 5న రాష్ట్ర బంద్‌కు ఇచ్చిన పిలుపుకు వామపక్ష పార్టీలు సంపూర్ణ మద్ధతు ప్రకటిస్తున్నాయి. బంద్‌ను జయప్రదం చేయవలసిందిగా అన్ని తరగతుల ప్రజానీకానికి విజ్ఞప్తి చేస్తున్నాము.

బొకారో, భిలాయి, రూర్‌కేలా, దుర్గాపూర్ ఉక్కు పరిశ్రమల ఏర్పాటు తర్వాత ఆంధ్రప్రదేశ్‌లో ఉక్కు పరిశ్రమ నెలకొల్పడానికి నాటి కేంద్ర ప్రభుత్వం నిరాకరించగా, 32 మంది ప్రాణ త్యాగాలు చేసి, తెలుగు ప్రజలు పోరాడి సాధించుకున్న విశాఖ ఉక్కు ఫ్యాక్టరీని బిజెపి కేంద్ర ప్రభుత్వం కార్పొరేట్‌లకు అమ్మడానికి పూనుకోడదం దారుణం. దేశంలో ప్రజల పన్నులతో, ప్రజల త్యాగంతో, ప్రజల స్వేదంతో నిర్మించుకున్న ప్రభుత్వ రంగ పరిశ్రమలు అమ్మివేయడమే ఆత్మనిర్భర భారత్ అంటున్న మోడీ మరలా మన దేశాన్ని పరాధీనం చేస్తున్నారు.

ప్రత్యేక హోదా, విభజన చట్టంలోని హామీలు అమలు విషయంలో రాష్ట్రాన్ని మోసం చేసిన బిజెపి విశాఖ ఉక్కు ఫ్యాక్టరీని ప్రైవేటీకరించాలని ప్రయత్నించడం రాష్ట్ర ప్రజలకు మరోసారి ద్రోహం చేయడమే.

విశాఖ స్టీల్ ప్లాంట్‌ను ప్రైవేటీకరించవద్దని రాజకీయాలకు అతీతంగా దాదాపు గత నెల రోజులుగా వివిధ రూపాలలో ఆందోళన చేస్తున్నారు. స్టీల్‌ప్లాంట్ కార్మికులు, ఉద్యోగులు, యావత్తు ఆంధ్ర రాష్ట్ర ప్రజలు, ప్రజాసంఘాలు, సంస్థలు, వ్యాపార సంఘాలు, మేధావులు ఈ నిర్ణయాన్ని తీవ్రంగా వ్యతిరేకిస్తున్నారు. అయినా కేంద్రప్రభుత్వం మొండిగా స్టీల్‌ప్లాంట్ అమ్మకానికి అన్ని ఏర్పాట్లు చేస్తున్నది. మంత్రివర్గ ఉపసంఘాన్ని కూడా ఏర్పాటు చేసింది.

ఈ నేపథ్యంలో పోరాడి సాధించుకున్న విశాఖ ఉక్కును మరలా అదే స్పూర్తితో నిలబెట్టుకోవడమే మన రాష్ట్రానికి భవిష్యత్తు. అందులో భాగంగానే కేంద్ర ప్రభుత్వంపై ఒత్తిడి పెంచేందుకు మార్చి 5న రాష్ట్ర స్థాయి బంద్ చేయాలని విశాఖ ఉక్కు పరిరక్షణ పోరాట వేదిక పిలుపునిచ్చింది.

ఈ బంద్ పిలుపుకు వామపక్ష పార్టీలు పూర్తి మద్ధతును ప్రకటిస్తున్నాయి. వివిధ రాజకీయ పార్టీలు, ప్రజాసంఘాలు, సంస్థలు, మేధావులతో సహా అన్ని తరగతుల ప్రజలు బంద్‌కు మద్ధతిచ్చి విశాఖ ఉక్కు పరిరక్షణకు కలిసి రావలసిందిగా విజ్ఞప్తి చేస్తున్నాము.

(కె.రామకృష్ణ)
సిపిఐ

(పెనుమల్లి మధు)
సిపిఐ(యం)

(వై.సాంబశివరావు)
సిపిఐ(యంఎల్) న్యూడెమోక్రసీ

(జాస్తి కిషోర్‌బాబు)
సిపిఐ(యంఎల్)

(కాటం నాగభూషణం)
యంసిపిఐ(యు)

(బి.బంగార్‌రావ్)
సిపిఐ(యంఎల్) లిబరేషన్

(చిట్టిపాటి వెంకటేశ్వర్లు)
సిపిఐ(యంఎల్) న్యూడెమోక్రసీ

(బి.ఎస్. అమర్‌నాథ్)
యస్‌యుసిఐ(సి)

(పి.వి.సుందరరామరాజు)
ఫార్వర్డ్‌బ్లాక్

(జానకి రాములు)
రివల్యూషనరీ సోషలిస్టు పార్టీ